TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969

ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 77 7- 6 - 2024 శుక్రవారం పేజీలు : 6 వెల.4/-



## 15న రాష్ట్ర సచివాలయం ముట్టడి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే**

**రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు**

**ఖైరతాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న తలపెట్టిన సచివాలయ ముట్టడిని జయప్రదం చేయాలని బీసీ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం బీసీ జనసభ, బీసీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'కామారెడ్డి డిక్లరేషన్-సమగ్ర కులగణన' అనే అం శంపై బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాంయాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాజ్యసభ స భ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. రా జ్యాంగంలో ఒక వర్గానికి ఇంతే

మిగతా 2లో



## ప్రభుత్వ పాలనకు
# తొలగిన అడ్డంకి

హైదరాబాద్, జూన్ 6

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది. ఎన్నికల క్రతువు పూర్తయి పాలనకు వేళయింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు దాదాపు ఏడు నెలల్లో మూడు నెలల పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండటంతో పెద్దగా ప్రభుత్వ కార్యకలాపాలు సాగలేదు. సంక్షేమ పథకాలూ ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. గురువారంతో కోడ్ ముగియడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించారు. ముందు క్షేత్రస్థాయి ఉద్యోగులు మొదలు ఐఏఎస్‌ల వరకు పెద్ద ఎత్తున బదిలీలు చేయనున్నారు. బదిలీల అనంతరం అధికారులందరికీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, పథకాల అమలుకు తీసుకోబోయే చర్యలపై దిశా నిర్దేశం చేస్తారు. ఉమ్మడి రాష్ట్ర ఆస్తుల పంపకం వివాదాలపైనా

మిగతా 2లో

- త్వరలోనే భారీ ఎత్తున అధికారుల బదిలీలు
- పాలనలో కాంగ్రెస్ ముద్రకు రేవంత్ కసరత్తు
- సీఎం చెబితే కానీ ఫైళ్లు కదలని పరిస్థితి
- ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ మార్పులు
- ప్రజా సంబంధాల విభాగంలోనూ ప్రక్షాళన
- వేగంగా సంక్షేమ పథకాల అమలుకు చర్యలు
- ఆర్థిక శాఖ బాధ్యతలు వికాస్‌రాజ్‌కు?
- చంద్రబాబుకు రేవంత్ ఫోన్.. అభినందనలు



# బీఆర్ఎస్ కథ ముగిసింది..

**కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది**
**రాష్ట్రానికి అండగా ఉన్నందుకే బీజేపీకి పట్టం**
**ఆంధ్రప్రదేశ్ తీర్పు హర్షణీయం: కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ/హైదరాబాద్/

బీఆర్ఎస్ కథ ముగిసిందని, కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్ రెడ్డి తెలిపారు. అందుకే ప్రజలు ప్రత్యామ్నాయంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. గురువారం ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలకు పాల్పడిందని, ఫలితంగా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. లోక్‌సభ

మిగతా 2లో



## ఇకపై కొత్త చంద్రబాబును చూస్తారు : చంద్రబాబు

టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్టీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎంపీలతో చంద్రబాబు మాట్లాడుతూ.. . ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. ఇకపై మీరంతా మారిన చంద్రబాబును

మిగతా 2లో

## విత్తనాల కొనుగోలుపై అవగాహన

**సీఎస్ శాంతికుమారి**

హైదరాబాద్, జూన్ 6

బ్లాక్ మారెటింగ్, విత్తనాల నిల్వలను అరికట్టడంలో సమర్థవంతమైన చర్యలు తీసుకున్నందుకు జిల్లాల కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి అభినందించారు. రాబోయే మూడు వారాల పాటు ఇదేవిధంగా నిఘా కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్యాక్ చేసిన విత్తనాలను కొనుగోలు



మిగతా 2లో

## విత్తనాల కొనుగోలుపై అవగాహన

మొదటిపేజీ తరువాయిం

చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సీజన్ ముగిసే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను భద్ర పరుచుకునేలా చూడాలని తద్వారా అవసరమైతే నష్ట పరిహారం క్లెయిమ్ చేసుకోవడానికి వీలవుతుందని సీఎస్ సూచించారు.కేంద్ర గోడౌన్ల నుంచి మండల స్థాయి వరకు ఎరువుల తరలింపును పర్యవేక్షించి రైతులకు సక్రమంగా అందేలా చూడాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉందా లేదా అనే విషయాన్ని నిర్ణీత గడువులోగా సర్వే చేయాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభించే నాటికి ఒక జత స్కూల్ యూనిఫాం విద్యార్థులకు అందేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## 15న రాష్ట్ర సచివాలయం ముట్టడి

మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని ఎక్కడా చెప్పలేదని, ఇప్పటికే బీహార్‌లో 70 శాతం, తమిళనాడులో 70 శా తం రిజర్వేషన్లు ఉన్నట్టు బీసీల లెక్కలు తేల్చారని చెప్పారు.

ఎన్నికల్లో బీసీలు పోటీ చేసినప్పుడు వారికి ఓట్లు పడటం లేదని, బీసీల ఓట్లు ఎక్కడికి పో తున్నాయ్.. ఎవరు తీసుకుపోతున్నారు అనే విషయాలను గమనించాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. రాజారాంయాదవ్ మాట్లాడుతూ.. ఈ నెల 15న తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడికి బీసీలందరూ అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ సంజీవ్‌నాయక్, ఆలిండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సా యినరేందర్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, అఖిల భారత యాదవ్ మహాసభ జాతీయ కార్యదర్శి రమేశ్‌యాదవ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రమణకుమార్, టీ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, న్యాయవాద జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి కుటుంబాన్ని పరిచయం చేసిన పవన్ కల్యాణ్



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి. జనసేన, బిజెపి కూటమి జయకేతనం ఎగురవేసిన ఈ క్రమంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి తన కుటుంబంతో సహా హాజరయ్యారు. సతీమణి అన్నాలెజినోవా కొణిదెలతో పాటు తన కుమారుడు అకీరా నందన్‌ను సైతం దిల్లీకి తీసుకెళ్లారు.కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈసందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది.



## ప్రభుత్వ పాలనకు

# తొలగిన అడ్డంకి

మొదటిపేజీ తరువాయి

అధికారులతో చర్చించనున్నారు. మొత్తం మీద రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ పాలన కోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

### అధికారుల బదిలీలు

డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దాంతో శాసనసభ ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి అవకాశం లేకపోయింది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్, మంత్రులు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగియడంతో సీఎం బదిలీలపై దృష్టి సారించారు. ఆర్నెల్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెద్దగా అధికారులు బదిలీలు చేయలేదు. ఈసారి భారీగానే బదిలీలు ఉంటాయని భావిస్తున్నారు. సీఎంవోలోనూ మార్పులు ఉండవచ్చని సమాచారం. వివిధ ప్రాంతాలు, పలు విభాగాల్లో ఒక్కొక్కరినీ తీసుకొచ్చి సీఎంవోలో ఓఎస్డీలు, సెక్రటరీలుగా నియమించి, పలు శాఖల బాధ్యతలను అప్పగించారు. సీఎం ఆశించినస్థాయిలో వారి పనితీరు లేదని, ముఖ్యమంత్రి చెబితే తప్ప ఫైలు కదలని పరిస్థితి ఉందనే ప్రచారం సచివాలయ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది.ముఖ్యమంత్రి ప్రజా సంబంధాలను పర్యవేక్షించే విభాగంలోనూ కీలక మార్పులు ఉండే అవకాశం ఉన్నదని సమాచారం. కేంద్రంలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం జూన్ చివరివారంలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అందులో రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు, నిధులు పరిశీలించిన తర్వాత జూలై రెండు లేదా మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలనే యోచనలో రేవంత్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు "ప్రజాపాలన"లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. అర్హులైన వారికి పథకాలు అందించాలని భావిస్తున్నారు. ధరణి పోర్టల్‌లో తలెత్తిన సమస్యలనూ త్వరితగతిన పరిష్కరించాలని సీఎం భావిస్తున్నారు. మూసీ నది సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పట్టాలెక్కించేలా అధికారులకు సీఎం సూచనలిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, పలు ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన బడ్జెట్ పైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఆగష్టు 15 లోగా రూ.2 లక్షల మేర రుణ మాఫీ చేస్తామని హామీనిచ్చిన నేపథ్యంలో నిధుల సమీకరణపై దృష్టి సారించారు.

### ఉమ్మడి ఆస్తులు, భూములపై నిర్ణయం

పదేళ్లుగా ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ జూన్ 2 నుంచి కేవలం తెలంగాణ రాజధానిగా మారిపోయింది. ఉమ్మడి ఆస్తుల విభజన మాత్రం పూర్తి కాలేదు. విభజన చట్టం షెడ్యూల్ 9, 10లో చేర్చిన ఆస్తులు, భూముల పంపకాలపై ఇరు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్ లిమిటెడ్ పరిధిలోని విలువైన భూములు షెడ్యూల్ 9, 10లో ఉన్నాయి. వీటిపైనా ఒక నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వానికి నిధులపరంగా వెసులుబాటు వస్తుంది.

### వికాసరాజ్‌కు ఆర్థిక శాఖ

కేంద్ర ఎన్నికల సంఘం ఆధీనంలోని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) కార్యాలయంలో పని చేస్తున్న ముగ్గురు రాష్ట్ర కేడర్ ఐఏఎసలలో కనీసం ఇద్దరిని తిరిగి ప్రభుత్వంలోకి తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. ముగ్గురికీ సిన్సియర్ అధికారులుగా పేరు ఉండడమే కాకుండా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎలాంటి మచ్చ పడకపోవడంతో వారిని ప్రభుత్వంలోకి తీసుకుని, కీలక బాధ్యతలు అప్పగించాలని యోచిస్తోంది. పార్లమెంటు ఎన్నికలు ముగియడం, ఇప్పట్లో కీలక ఎన్నికలు లేకపోవడంతో ఆ ఐఏఎసలను తిరిగి ప్రధాన స్రవంతిలోకి తీసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం కూడా అనుమతిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సీఈవో వికాసరాజ్‌ను మళ్లీ ప్రభుత్వంలోకి తీసుకొని, ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించవచ్చన్న చర్చ జరుగుతోంది. సీఈఓ కార్యాలయంలో 2003 బ్యాచ్‌కు చెందిన డీఎస్ లోకేషకుమార్ అదనపు సీఈఓగా, 2009 బ్యాచ్‌కు చెందిన సర్ఫరాజ్ అహ్మద్ జాయింట్ సీఈఓగా పని చేస్తున్నారు. వీరిద్దరినీ తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. లూప్ లైన్‌లో ఉన్న అధికారుల్లో ఒకరిని సీఈవోగా నియమించే అవకాశం ఉంది.

## బీఆర్ఎస్ కథ ముగిసింది..

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో బీఆర్ఎస్ 14 చోట్ల మూడో స్థానానికి పరిమితమైందని, ఎనిమిది చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌లోనూ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలిచారని చెప్పారు.గజ్వేల్, సిద్ధిపేట, మెదక్‌లో బీఆర్ఎస్ రూ.వందల కోట్లు పంచిపెట్టినా ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని అన్నారు. పదేళ్లలో రూ.పది లక్షల కోట్లతో తెలంగాణలో అభివృద్ధి చేశామని.. అందువల్లే ప్రజలు ఎనిమిది సీట్లలో బీజేపీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. మరో ఆరు చోట్ల రెండో స్థానంలో నిలిచామని, బలమైన ప్రత్యామ్నాయంగా మారామని చెప్పారు. కాంగ్రెస్ ఆరు నెలల పాలనపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, అందుకే ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు తగ్గాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌తో పాటు ఆయన ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. పసుపు బోర్డు విషయంలో ఎన్నో విమర్శలు చేసినా.. ప్రజలు అర్వింద్‌ను గెలిపించారని చెప్పారు. ఏపీలో ప్రజల తీర్పు హర్షణీయమని అన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

### స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వాలి: లక్ష్మణ్

తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని, ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి 14 శాతం ఓట్లు వస్తే, లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు.

### కాంగ్రెస్ ఓట్లూ మాకే పడ్డాయి: కొండా

ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎసతో పాటు పలు చోట్ల కాంగ్రెస్ ఓట్లు కూడా తమకు పడ్డాయని చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడారు. ఒకవేళ బీఆర్ఎస్ ఓట్లు మాత్రమే తమకు పడి ఉంటే, తాండూరు, వికారాబాద్ వంటి ప్రాంతాల్లో తమకు మెజారిటీ వచ్చేది కాదన్నారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలతో రైతులు సతమతమవుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎసఎస్ ప్రభాకర్ ఆరోపించారు. విద్యుత్తు కోతలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి తక్షణం రైతుల సమస్యలపై సమీక్షించాలని కోరారు.

### చినజీయర్ ఆశీస్సులు తీసుకున్న ఈటల

మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన ఈటల రాజేందర్ ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఈటల పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి.. ఈటలకు శాలువా కప్పి మంగళ శాసనములు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఇకపై కొత్త చంద్రబాబును చూస్తారు : చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

చూస్తారని అన్నారు. చంద్రబాబు మారరు.. ఎవరి మాట వినరు అనే మాట ఇక వినిపించబోదని అన్నారు. ఇకపై తనను ఎంపీలు తరచూ కలుస్తూ ఉండాలని కోరారు. ఎంత బిజీగా ఉన్నా పక్కకు వచ్చి మరీ ఎంపీలతో మాట్లాడతానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండబోదని.. పూర్తి రాజకీయ పాలన తెస్తామని అన్నారు."ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు. ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు. చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు.. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలందరూ తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మీతో మాట్లాడతాను. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు %-% అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకపై ప్రతి అంశాన్ని నేను వింటాను.. నేనే చూస్తాను. ఇకపై రాజకీయ పరిపాలన ఉంటుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేయాలి. ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తల కష్టం, త్యాగం, కృషి వల్లే ఇవాళ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈనెల 12 ప్రమాణ స్వీకారం చేస్తా. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలి" అని టీడీపీ అధినేత చంద్రబాబు పార్లమెంటరీ సమావేశంలో కొత్తగా ఎంపీలుగా ఎన్నికైన నేతలకు సూచించారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/వరంగల్:
వరంగల్ లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎంపీ కావ్య తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా (జ్యూస్)పండ్ల రసాలు పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.
జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రములో వాస్విక్ ఫౌండేషన్ వారిచేత ఏర్పాటు చేసిన చలివేంద్రము వద్ద ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కూతురు చిరంజీవి మహతి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పండ్ల రసాలను (జ్యూస్) పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి,నూకల నర్సి రెడ్డి,వడ్డేపల్లి మల్లారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాజ నర్సయ్య, గంధమల్ల నరేందర్,జంగిటి సిద్దులు,షబ్బీర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల గ్రామంలో బడిబాట కార్యక్రమం

–ఈ కార్యక్రమంలో పాలుగోన్నా అంగన్వాడీ సూపర్వైజర్ మేడం మాధవి



మన సాక్షి గొంతుక జూన్ 07 (చెన్నూర్)
బడిబాట కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ మండలంలోని సుద్దాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ (ఎస్సీ) సెంటర్ లో అంగన్వాడీ టీచర్ ఎస్ సుమలత ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు.చెన్నూర్ మండల అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి,మేడం మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సామాజిక బాధ్యత ఎంతో దోహదపడుతుందని అలాగే మూడు సంవత్సరాలు దాటినా పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోని ఫ్రీ స్కూల్స్ కి పంపించాలని గ్రామ పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రవేట్ స్కూల్స్ కి దిటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య ని అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయమ్మ,గర్భిణీలు,కిషోర బాలికలు, పిల్లలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి

- ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలి
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం



మాట్లాడుతున్న ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
ప్రైవేట్ విద్యా సంస్థల నిలువు దోపిడీ ని అరికట్టడం తో పాటు,విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు.ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని ప్రవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని,ఫీజులకు హద్దులు లేకుండా మితిమీరి పెంచుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం వేస్తున్నారని అన్నారు.విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని,మండల విద్యాశాఖ అధికారుల పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతూ ఎల్.కె.జి విద్యార్థులకే 20 వేల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నా,అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్,నోట్ బుక్స్ అమ్మకాలను నిషేధించాలని,గుర్తింపు లేని పాఠశాలలతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ,జిల్లా సహాయ కార్యదర్శి యకన్న రాథోడ్,నాయకులు సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఆలింపూర్‌లో బడిబాట ర్యాలీ

## పాల్గొన్న ఎంపిటిసి ఎండి మసూద్

మన సాక్షి గొంతుక/ ప్రతినిధి బచ్చన్నపేట మండలం
బచ్చన్నపేట మండలం ,ఆలింపూర్ గ్రామంలో బడిబాట ను ప్రధానోపాధ్యాయులు యాదయ్య తో కలిసి ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ప్రారంభించారు. బడిబాట ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలలను బలోపేతం చేస్తు అన్ని వసతులు కల్పిస్తుందని ,అందుకే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ అన్నారు. తదనంతరం బడిబాట ర్యాలీని ప్రారంభించి విద్యార్తుల తల్లిదండ్రులను కలసి పాఠశాలలో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .అనంతరం శ్రమదానం చేసి పాఠశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటి, బాలకృష్ణ, రమణి ,నరసమ్మ, మమత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడి టీచర్లు వినోద,రమ, విజయ, వివో అధ్యక్షురాలు విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ప్రపంచ వరి సదస్సు

హైదరాబాద్, జూన్ 6
అంతర్జాతీయ కమాడిటీస్ సంస్థ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణాలో ఈ నెల 7, 8 తేదీల్లో ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నది. అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని అధికారులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, రైతులు వినియోగించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అనంతరం మన దేశంలో వరి ఉత్పత్తి దాదాపు 8రెట్లు పెరిగి, 14 కోట్ల మెట్రిక్ టన్నులకు చేరుకుందని చెప్పారు. వరి ఎగుమతులలో భారతదేశ వాటా దాదాపు 45శాతంగా ఉందని, మన దేశం నుంచి వివిధ రకాల వరి ధాన్యం సుమారు 100 దేశాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలాంటి వరి మిగులు రాష్ట్రాలకు వరి ధాన్యాన్ని ఎగుమతి చేసే అవకాశాలు చాలా ఉన్నాయని ఆయన సూచించారు.



# పట్టుకుంటే షాక్... పట్టించుకోని అధికారులు


**పోచారం 6 జూన్ (మన సాక్షి గొంతుక)**

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీలో 6, 7, 8వ వార్డులో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న... పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, విద్యుత్ అధికారులు మరియు ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు...గత నెల 26వ తేదీన భారీ ఈదురుగాలతో కుండపోతగా కురిసిన వర్షాలకు, కాలనీలోని విద్యుత్ ట్రాన్స్ఫర్లకు అనుకొని ఉన్న చెట్లు విద్యుత్ ట్రాన్స్ఫార్ల మీద పడి విద్యుత్ ట్రాన్స్ఫరాలు కుప్ప కూలిపోవడంతో, విద్యుత్ కు అంతరాయం కలగడంతో, విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో, విద్యుత్ అధికారులు వచ్చి శాశ్వత పరిష్కారం చేయకుండా, తాత్కాలికంగా విద్యుత్ స్తంభాలు వేసి, కిందపడి పగిలిపోయిన ఫైబర్ విద్యుత్ ఫీజు బాక్స్ లు, అమర్చి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చేసి, పనిచేశామా... విద్యుత్ వచ్చిందా... అనే ధోరణిలో విద్యుత్ అధికారులు చేతులు దులుపుకున్నారు. మరలా ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు గానీ విద్యుత్ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని అటువైపు కన్నెత్తి చూడలేదు. కనీసం ఫీజు బాక్స్ చుట్టూ తగిన బందోబస్తు చేయకుండా వదిలేయడంతో.ప్రజలు విద్యుత్ ట్రాన్స్ఫరాలు సరిగలేక, అండర్ గ్రౌండ్ కేబుల్లు పాడైపోయి విద్యుత్ ఎక్కువ తక్కువ రావడం, విద్యుత్ ఎప్పుడు పడితే అప్పుడు పోవడం, పిల్లలు తిరిగే ఏరియాలో విద్యుత్ స్తంభాల వద్ద, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఫీజ్ బాక్సులు నుండి విద్యుత్ ఫీజులు, వైర్లు బయటికి వచ్చి కరెంట్ షాక్ తో పెద్దలు, పిల్లల ప్రాణాలకు అపాయం కలిగే విధంగా ఉన్నాయని. విద్యుత్ అధికారులకు, మునిసిపల్ అధికారులకు, మరియు ప్రజా ప్రతినిధులకు తమ గోడు విన్నవించుకున్న. పట్టి పట్టనట్టు, చూసి చూడనట్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు





వ్యవహరిస్తున్నారని కాలనీ ప్రజలు భయంతో వాపోతున్నారు. దీనిపై పైఅధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, ఈ సమస్యలను పరిష్కరించాలని పత్రిక ముఖంగా ప్రజలు విన్నవించుకున్నారు.





# ప్రజలకు తన జీవితాన్నే అంకితం చేసిన జననేత ఏనుగు సుదర్శన్ రెడ్డి

**ఘట్కేసర్, 6 జూన్ (మన సాక్షి గొంతుక)**

మనం బ్రతకడం ఆశ... అదే పదిమందిని బతికించడం ఆశయం... ఆయనతోపాటు పదిమంది బతకాలనె ఆశయంతో ముందుకు వెళుతున్న. నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, జీవితంలో ఎటువంటి సమస్య వచ్చినా దీటుగా ఎదుర్కోవడంతో పాటు మంచి, మర్యాద తెలిసిన వ్యక్తి. వైయస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు సహాయం చేస్తూ, తన బ్రతుకు ప్రజలకే అంకితం చేసిన నాయకుడు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ తాళ్ల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 100 మంది పైగా రక్తదానం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కేకులు, శాలువాలకు బదులు, పిల్లల చదువులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, బహుమతులుగా పుట్టినరోజు జరుపుకుంటున్న ఏనుగు సుదర్శన్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా విశ్రాంత కలెక్టర్ ఎం.వి రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ కార్పొరేషన్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు వివిధ బిజెపి మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న వితరణ

## అన్నదానం మహాధనం అని వారు పేర్కొన్నారు.

**మన సాక్షి గొంతుక /జూన్ 07(రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

శంషాబాద్ మున్సిపాలిటీలోని కోట మైసమ్మ దేవాలయం సిద్ధంతీ బస్తిలో ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున కూటమైసమ్మ దేవాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగాపాల్గొన్నవారు, కౌన్సిలర్ మేకల వెంకటేష్, మేకల పవన్,మేకల ఆనంద ముదిరాజ్, మేకల,బాలకృష్ణ,ప్రవీణ్,శ్రీనివాస్,లడ్డు,ఉదయ్,రమేష్ నాని,బాలు,నరేందర్,చింటూ,చంటిఅభి బస్తీ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అన్నదానం మహాధనం అని వారు పేర్కొన్నారు..







# ప్రాణాలు తీసిన పిడుగుల వాన

**రాష్ట్ర వ్యాప్తంగా 9 మంది మృత్యువాత**
**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం**
**3, 4 రోజుల్లో రాష్ట్రమంతటా వర్షాలు**



**న్యూస్‌నెట్‌వర్క్, జూన్ 6**

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి భారీగా ప్రాణ నష్టం జరిగింది. పలు జిల్లాల్లో బీభత్సం సృష్టించిన పిడుగుల వానకు ఒకేరోజు తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. పెద్ద ఎత్తున వరదనీరు చేరి పట్టణాలు, కాలనీలు, రహదారులు జలమయమయ్యాయి. వివిధ మార్కెట్ యార్డుల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్దయింది. పలు చోట్ల చెట్లు కూలిపడి విద్యుత్తు తీగలపై పడటం వల్ల కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మరికొన్ని చోట్ల కూలిన చెట్లు రోడ్లపై అడ్డంగా పడటంతో ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగింది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ గ్రామానికి చెందిన యువరైతు ముడపల్లి ప్రవీణ్ (26), తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామానికి చెందిన మాగీర్వాడ్ శ్రీ (10) పిడుగు పడి మృతి చెందారు.

## వాట్సాప్ గ్రూపులో ఫోటోలు తొలగించారని.. ఇద్దరిని హతమార్చిన బీజేపీ నేత

### రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో ఘటన

**కడ్తాల్, జూన్ 6 :** వాట్సాప్ గ్రూపులో తన ఫొటోలు తొలగించారంటూ ఓ బీజేపీ నాయకుడు ఇద్దరిని హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లో కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కడ్తాల్ మండలం గోవిందాయిపల్లికి చెందిన బీజేపీ నేత జల్కం రవి కడ్తాల్ సమీపంలోని బటర్‌ఫ్లై సిటీ వెంచర్‌లో ఓ విల్లాను అద్దెకు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 4న విల్లాలో జరుపుకొన్న తన పుట్టిన రోజు ఫొటోలను రవి తన గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. అధిక సంఖ్యలో ఫొటోలు పెట్టడంతో గ్రామానికి చెందిన శేషగారి శివగౌడ్(27), గుండెమోని శివగౌడ్ (25) అభ్యంతరం వ్యక్తం చేయడమేగాక ఫొటోలను గ్రూప్ నుంచి తొలగించారనే నెపంతో రవి బుధవారం సాయంత్రం తన విల్లాకు వారిని పిలిపించుకున్నాడు.

ఆ విల్లాలో రవితోపాటు ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన బీజేవైఎం నాయకుడు పల్లె రాజుగౌడ్ కూడా ఉన్నాడు. నలుగురు కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో ఫొటోల తొలగింపు విషయమై వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమం లో ఆ ఇద్దరు యువకులపై రవి, రాజుగౌడ్ పదునైన ఆయుధాలతో దాడి చేసి చంపి, విల్లాకు తాళం వేసి అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

సరికొత్త కీలక నిర్ణయాలతో ఏపీలో కూటమి సర్కారు కొలువు తీరనున్న తరుణంలో.. జనాభిమానం లక్ష్యంగా పాలనకు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. సూపర్ సిక్స్ నినాదంతో 25 హామీలను గుమ్మరించి అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న కూటమి.. తమ హామీలను అమలు చేయాలంటే ఎన్నో వ్యవస్థలను ప్రక్షాళనం చేయకతప్పదు. పునర్నిర్మాణ అనివార్యం. ఈ స్థితిలో ప్రజాపాలనకు వలంటరీ వ్యవస్థే కీలకం. గతంలో జన్మభూమి కమిటీలతో ప్రజలకు దూరమైన తెలుగుదేశం ప్రభుత్వం.. ఈ సారి పాత తప్పిదాల పునరావృతానికి ససేమిరా అంటోంది. అప్పట్లో జన్మభూమి కమిటీలకు ఎలాంటి గౌరవ భృతి లేదు. ఫలితంగా ఆమ్యామ్యాల పర్వం ప్రభుత్వం కొంపను ముంచింది. వివక్ష, లంచాలు లేని వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన జగన్ ప్రభుత్వం చివరి దశలో.. వలంటీర్లను రాజకీయ సైన్యంగా ప్రయోగించబోయి బోర్ల పడింది. ఈ విపత్కర స్థితిని గుర్తించిన కూటమి ప్రభుత్వం తాజాగా.. వలంటీర్ల వ్యవస్థ పునర్నిర్మాణంపై దృష్టి సారించింది.

[redacted]

విజయవాడ [redacted]

# వలంటీర్లకు రైట్ రైట్



- తెరమీదకు ఇకపై కొత్త వ్యవస్థ
- 2.29 లక్షల మంది విధులకు హాజరు
- వేతనాల పెంపుదల ఖాయమే
- గ్రామానికి అయిదుగురు వలంటర్లు
- సర్పంచుల ఆధీనంలోనే పనులు
- రాజీనామా చేసిన వారు.. అంతే సంగతి

ఎన్నికల సమయంలో ఏపీలో వివాదాస్పదంగా మారిన వలంటీర్ల వ్యవస్థ మార్పులు, చేర్పులపై భారీ కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. రాజకీయ సైన్యంగా జగన్ ప్రకటిస్తే.. స్వచ్ఛంధ సేవగా.. వలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు వలంటీర్ల నియామకంతో పాటు వ్యవస్థ కొనసాగింపులో సమూల మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. జీతం పెంపుపై నిర్ణయం తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ల వేతనం ₹10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ స్థితిలో వలంటర్లీలో ఉద్యోగంపైనే ఆశ పెరిగింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన 24గంటల్లోనూ వలంటీర్లలో పెనుమార్పు వచ్చింది. రాజీనామా చేయని సుమారు 2 లక్షలకు పైగా వలంటీర్లు గురువారం విధులకు హాజరైనట్టు తెలుస్తోంది.

**ఎన్నికల కాలంలో విధులకు దూరం..**

వైసీపీ ఎమ్మెల్యే సిఫార్సులతో గ్రామాల్లో చక్రం తిప్పిన వలంటీర్లు.. ఎన్నికల కమిషన్ విధులకు దూరంగా ఉన్నారు. తాము అధికారంలోకి వస్తే వలంటీర్లను కొనసాగిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించటం.. పైగా అధికారంలోకి రావటంతో వలంటీర్లలో తమ భవిష్యత్తుపై ఆశ పెరిగింది. మన బతుకు తీరు మారుతుంది అనే రీతిలో సచివాలయాల్లో డ్యూటీకి వస్తున్నట్టు తెలుస్తోంది.

## డ్రాప్ ఔట్స్‌కు నోచాన్స్

**రాజీనామా చేసిన వారిలో ఆందోళన..**

వైసీపీ ఎమ్మెల్యేలకు నమ్మిన బంటుల్లా వ్యవహరించిన వలంటీర్లకు గుండె కోత తప్పలేదు. ఎన్నికల కమిషన్ నిబంధనల కట్టడిని ధిక్కరించిన ఎమ్మెల్యేలు.. విధులకు సహాయ నిరాకరణ మంత్రం పాటించారు. తమ వలంటీర్లను రాజీనామా చేయించారు. ఫలితంగా వృద్ధులకు పెన్షన్ల పంపిణీ నీరుగారిపోతుందని, దీనికి కారణం తెలుగుదేశం కూటమేనని ప్రచారాస్త్రం సంధించారు. ఫలితంగా ఏపీలో 65 వేల మందికి పైగా రాజీనామా చేసి.. తమ స్మార్ట్ ఫోన్లను సచివాలయంలో అప్పగించారు. వైసీపీ అధికారంలోకి రాగానే సచివాలయంలో రింగ్ మాస్టార్లుగా చక్రం తిప్పుతామని ఆశించారు.

**అనకాలపల్లి జిల్లాలో అత్యధికం..**

ఇందులో అనకాపల్లి జిల్లాలో 8,550 మంది వలంటీర్లకు గాను 2,143 మంది, కాకినాడ జిల్లాలో 6,100 మందికి గాను 700మంది, బాపట్ల జిల్లాలో 8,400 మందికి గాను 4,800 మంది రాజీనామా చేశారు. బాపట్ల జిల్లాలో కోడ్ ఉల్లంఘన కింద 42 మందిని సస్పెండ్ చేశారు. కృష్ణా జిల్లాలోనూ చిత్తూరు జిల్లాలో 9వేల మందికి గాను 3వేల మంది ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత రాజీనామా చేశారు. వీరిలో, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల్లోనే ఎక్కువమంది ఉన్నారు. పల్నాడు జిల్లాలో మొత్తం 9వేల మందికి గాను 2,351 మంది రాజీనామా చేశారు. అంతే కాదు, నాయకుల మాటలు విని రాజీనామా చేసిన వలంటీర్ల స్థితి గతి మారిపోయింది. టీడీపీ అభ్యర్థులు విజయం సాధించటంతో.. ఈ ఎన్నికల్లో వలంటర్లీలు సక్రమంగా పని చేయలేదని, ఓట్ల కొనుగోలుకు ఇచ్చిన సొమ్మును నొక్కేశారని వలంటీర్లపై మరో నింద తప్పలేదు.

### సరికొత్త నోటిఫికేషన్‌కు కసరత్తు

రాజీనామా చేయని వలంటీర్లను కొనసాగిస్తూ.. రాజీనామా చేసిన వలంటీర్లు స్థానంలో నియామకాల కోసం తాజాగా కసరత్తు జరుగుతోంది. ఇక ప్రతీ గ్రామంలో ఐదుగురు మాత్రమే వలంటర్లు ఉంటారని చెబుతున్నారు. ఇప్పుడున్న 5000 జీతాన్ని పదివేల రూపాయలకు పెంపు దిశగా నిర్ణయం అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం పూర్తి విధి విధానాలను ఖరారు చేయనుంది. వలంటీర్ల నియామకంలో డిగ్రీ ఉత్తీర్ణత చెంది 1994నుంచి 2003 వరకు వయసు వయోపరిమితిగా నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. గ్రామ పరిధిలోనే కాకుండా మండల పరిధిలో విధులుకు హాజరయ్యేలా మార్పులు చేస్తున్నట్లు సమాచారం. వలంటరీ సచివాలయ సిబ్బంది వ్యవస్థ గ్రామ సర్పంచుల ఆధీనంలో పూర్తి అధికారం ఉండేలా విధి విధానాల రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక.. కొత్తగా ప్రతి గ్రామానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు.

### బట్వాడాలోనూ మార్పులు

సంక్షేమ పథకాల అమలులో ఇప్పటి వరకు ప్రతీ నెలా ఇంటింటికి వలంటీర్ వెళ్లి పెన్షన్ పంపిణీ చేసేది. దీనిపైన పునరాలోచన చేస్తున్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ప్రతి నెల ఇచ్చే పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేయాలా? ప్రస్తుత విధానం కొనసాగించాలా? అనే అంశంపై ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తుది నిర్ణయం తీసుకోన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త కార్యాచరణ సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. పాలనలో కీలకంగా మారునున్న వలంటీర్ వ్యవస్థపై అన్ని కోణాల్లోనూ కసరత్తు చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు.

# మంచుకొండల్లో మృత్యుఘోష

- ట్రెక్కింగ్ చేస్తూ తొమ్మిది మంది మృతి
- ఆకస్మికంగా చెలరేగిన మంచు తుపాన్
- ఏకంగా 18 మంది గల్లంతు
- తొమ్మిది మృతదేహాల వెలికితీత
- మృతులంతా కర్నాటక వాసులే
- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

ముంచెత్తిన అవలాంచి



ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వతాల్లో విహారయాత్రకు వెళ్లిన కన్నడిగులకు చేదు అనుభవం ఎదురైంది. నిత్య జీవితంలో ఒత్తిళ్ల నుంచి దూరంగా పర్వతారోహణకు వెళ్తే పెను ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఉత్తరకాశీ, తెహరి జిల్లా సరిహద్దు భాగాల్లో మంచుకొండల్లో ట్రెక్కింగ్ చేస్తున్నవారిలో కర్నాటకకు చెందిన 18 మందితో పాటుగా 22 మంది వర్షం, మంచు, ప్రతికూల వాతావరణంలో చిక్కుకుపోయారు. వారిలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మృతి చెందగా, పలువురు మిస్సయ్యారు. సహస్రతల్ ప్రాంతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.

**మంచులో మరికొందరు..**

ముగ్గురు స్థానిక గైడ్‌లతో పాటు కర్నాటకకు చెందిన 18 మంది ట్రెక్కర్లు, మహారాష్ట్రకు చెందిన ఒకరు హిమాలయాల్లో 4,100 4,400 మీటర్ల ఎత్తులో ఉన్న సహస్రతల్ ఆల్పైన్ సరస్సు దగ్గర బుధవారం ట్రెక్కింగ్ చేస్తున్నారు. వీరంతా హఠాత్తుగా మంచులో చిక్కుకుపోయారు. వీరిలో తొమ్మిది మంది మరణించగా మరో తొమ్మిది మంది జాడ తెలియలేదని అధికారులు తెలిపారు.

**ముమ్మరంగా సహాయక చర్యలు**

ఈ విషయం తెలిసిన వెంటనే అక్కడి ప్రభుత్వం సైన్యం, హెలికాప్టర్లతో సహాయక చర్యలను చేపట్టింది. కర్నాటకకు చెందిన పలువురిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తీసుకువచ్చారు. సౌమ్య వివేక్ (37) వినయ్ కృష్ణమూర్తి (47) శివజ్యోతి, సుధాకర్, బి.ఎన్.నాయుడు (64), సతి గురురాజ్ (40), సీనా (48)తో పాటు పలువురిని కాపాడినట్లు అధికారులు తెలిపారు.

**తొమ్మిది మంది జాడలేదు..**

బెంగళూరుకు చెందిన సుజాత (52), పదిని హెగ్డే (35), చైత్ర (48), సింధు (45) వెంకటేశ్ ప్రసాద్ (55), అనిత (61), ఆశా సుధాకర్ (72), పద్మనాభ్ కేపీఎస్ (50), వినాయక్ (52) మరణించినట్లు ఉత్తరాఖండ్ అధికారులు తెలిపారు. 13 మంది ఆరోగ్యం విషమంగా ఉండగా వారిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**గత నెల 29 నుంచి ట్రెక్కింగ్**

ఇండియన్ మౌంటెనీరింగ్ ఫెడరేషన్ ద్వారా హిమాలయాల అధిరోహణకు మే 29వ తేదీన వీరంతా వెళ్లినట్లు తెలుస్తోంది. జూన్ 7వ తేదీన తిరిగి రావాలి. అయితే మార్గమధ్యలో సహస్రతాల్ అనే చోట విపరీతమైన మంచు తుపాను, చలిగాలుల్లో చిక్కుకుపోయారు. ఆ బృందంలో 18 మంది బెంగళూరువాసులు, ఒకరు పూణెవాసి, ముగ్గురు స్థానిక గైడ్లు ఉన్నారు. కర్నాటక మంత్రి కృష్ణ భైరెగౌడ బాధితులకు సహాయం కోసం ఉత్తరాఖండ్‌కు వెళ్లారు.

## మావోయిస్టులపై రివార్డులు

### ఫొటోలతో వాల్‌పోస్టర్లు విడుదల

మావోయిస్టులపై పోలీసులు రివార్డులు ప్రకటించారు. ఈ మేరకు పలు గ్రామాలలో మావోయిస్టుల ఫొటోల తోపాటు బహుమతులు వివరాలతో కూడిన వాల్‌పోస్టర్లను అతికించారు. ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం, బిల్ట్ ఫ్యాక్టరీ మెయిన్ గేట్, ప్రధాన జంక్షన్ల వద్ద మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వీటిని అతికించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ఆటంక పరుస్తున్న మావోయిస్టుల ఆచూకీ తెలిపిన వారికి లక్ష రూపాయల నుంచి రూ.20 లక్షల వరకు నగదు బహుమతి అందిస్తామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వాల్ పోస్టర్లలో పేర్కొన్నారు.

# ఇది ఆరంభం మాత్రమే..

- తెలంగాణ ప్రజల కోసమే బీజేపీ పనిచేస్తుంది
- పత్తాలేని బీఆర్ఎస్... కాంగ్రెస్ ముసుగులో ఎంఐఎం పోటీ
- బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



తెలంగాణ ప్రజల కోసం బీజేపీ పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ .. ఈ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పార్టీ ఎదుగుదలకు ఆరంభం మాత్రమే అని, బీఆర్ఎస్ తమ ఉనికిని కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ 14 చోట్ల 3వ స్థానానికే పరిమితమైందని, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ తప్ప మిగిలిన చోట్ల మూడో, నాలుగో స్థానానికి పడిపోయిందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానాలు గెలిచిన చోట్ల కూడా ఈ సారి ఓట్లు తగ్గాయని, ఆయా స్థానాల్లో బీజేపీ పుంజుకుందని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది చోట్ల బీజేపీ విజయం సాధించందన్నారు. మరో ఆరుచోట్ల రెండో స్థానంలో నిలిచిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలిచారన్నారు. సీఎం రేవంత్ ఎన్ని కుయుక్తులు పన్నినా కాషాయం పార్టీకే పట్టం కట్టారని తెలిపారు. గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో కూడా ఈటెల దాదాపు 3.5 లక్షల మెజారిటీతో గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ పార్టీ సికింద్రాబాద్ లో పోటీ చేసిందన్నారు. నాంపల్లి సెగ్మెంట్ గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రత్యామ్నాయంగా మారిందన్నారు.

# అమెరికా అదుర్స్..
## సూపర్ ఓవర్‌లో పాక్‌పై సంచలన విజయం

### సూపర్ ఓవర్‌లో పాక్‌పై అద్భుత విజయం

### టీ20 ప్రపంచకప్ టోర్నీ



**డల్లాస్:** ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో ఆతిథ్య అమెరికా అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయంతో కదంతొక్కింది. గురువారం ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరు(సూపర్ ఓవర్)లో యూఎస్ఏ చారిత్రక విజయం సాధించింది. మహమ్మద్ ఆమిర్ వేసిన సూపర్ ఓవర్‌లో అమెరికా ఒక వికెట్ కోల్పోయి 18 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పాక్ వికెట్ కోల్పోయి 13 పరుగులకు పరిమితమైంది. టీ20ల్లో పాకిస్థాన్‌పై యూఎస్ఏకు ఇది తొలి విజయం కావడం విశేషం. అంతకుముందు టాస్ కోల్పోయిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులకే పరిమితమైంది. ఆ జట్టు బ్యాటర్లలో సారథి బాబర్ ఆజమ్ (44), షాదాబ్ ఖాన్ (40) ఫర్వాలేదనిపించగా ఆఖర్లో షహీన్ షా అఫ్రిది (23 నాటౌట్) మెరుపులతో పాక్ ఆ మాత్రం స్కోరైనా చేసింది. రిజ్వాన్(9), ఉస్మాన్‌ఖాన్(3) ఫకర్ జమాన్(11), అజమ్‌ఖాన్(0) ఘోరంగా విఫలమయ్యారు. అమెరికా బౌలర్లు సమిష్టిగా రాణించి బాబర్ సేనను కట్టడి చేశారు. నొస్తుష్ కెంజిగె (3/30), నేత్రవల్కర్ (2/18) అద్భుత బౌలింగ్‌తో పటిష్టమైన పాక్ బ్యాటింగ్ ఆర్డర్ విఫలమైంది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన అమెరికా 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సరిగ్గా 159 పరుగులు చేసింది. ఓపెనర్ మెనాక్ పటేల్(50), అరోన్ జోన్స్(36 నాటౌట్), అండ్రిస్ గౌస్(35) రాణించారు. అమిర్, నసీమ్‌షా, రవూఫ్ ఒక్కో వికెట్ తీశారు. మోనాక్ పటేల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

సంక్షిప్త స్కోర్లు:
పాకిస్థాన్: 20 ఓవర్లలో 159/7 (బాబర్ 44, షాదాబ్ 40, కెంజిగె 3/30, నేత్రవల్కర్ 2/18).
అమెరికా: 20 ఓవర్లలో 159/3 (మోనాక్ పటేల్ 50, జోన్స్ 36 నాటౌట్, అమిర్ 1/25, నసీమ్ 1/26)

**సూపర్ ఓవర్ స్కోర్లు**
**అమెరికా: 18/1**
**పాకిస్థాన్: 13/1**




# వయ్యారాల ప్రదర్శన

డీజే టిల్లు సినిమాతో నేహా శెట్టి ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. అంతకు ముందు చేసిన రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డ కూడా డీజే టిల్లు వల్ల నేహా శెట్టి దశ తిరిగింది. ఆ సినిమాలో రాధిక పాత్రను పోషించడం వల్ల ఖతం అనుకున్న కెరీర్ కి జీవం పోసినట్లు అయ్యింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఇప్పటికే ఎన్నో సార్లు నిరూపితం అయ్యింది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేసిన ఫోటోలు చూపు తిప్పకోనివ్వడం లేదు అంటూ టాక్ వినిపిస్తుంది. చీర కట్టు లో క్లీ వేజ్ షో చేస్తూ పైట జార్చినట్లుగా స్టైల్ గా ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన అందాల ముద్దుగుమ్మ నేహా శెట్టి ఈ స్థాయిలో కన్నుల విందు చేస్తూ ఉంటే చూపు తిప్పకోలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే నేహా శెట్టి యొక్క అందాల ప్రదర్శన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు చీర కట్టు లో ఈ అమ్మడిని చూస్తూ ఉంటే మనసు మనసులో ఉండటం లేదు అన్నట్లుగా నెటిజన్స్ మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇటీవల టిల్లు స్క్వేర్ సినిమాలో కనిపించిన నేహా శెట్టి ఆ తర్వాత రాబోతున్న టిల్లు క్యూబ్ లో కూడా పూర్తి స్థాయి పాత్ర తో కనిపించే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మరో వైపు నేహా శెట్టి మరో రెండు సినిమాల్లో కూడా నటిస్తుంది.



# శర్మ ఆరబోత

సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో ఎక్కువగా కనిపిస్తున్న ముద్దుగుమ్మ కంగనా శర్మ. ఈ అమ్మడు అందాల ఆరబోత చేయడం ద్వారా రెగ్యులర్ గా ట్రెండింగ్ అవుతున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందాల ఆరబోత ఫోటోలను అంతకు మించి అన్నట్లుగా షేర్ చేయడం ద్వారా ఆకట్టుకుంది. అందమైన ముద్దుగుమ్మ కంగనా శర్మ అందాల ఫోటో షూట్ క్లిక్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తున్న కంగనా కు బాలీవుడ్ నుంచి స్టార్ హీరోల సినిమాల్లో ఎందుకు ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట సందడి చేస్తున్న ఈమె ఫోటోలు మరియు వీడియోలు నెట్టింట నెటిజన్స్ కి వినోదాన్ని పంచుతున్నాయి.



# చురుక్కుమంటున్న గుంటూరు కారం



కన్నడ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల తెలుగు లో పెళ్లి సందడి సినిమాతో అడుగు పెట్టిన విషయం తెల్సిందే. పెళ్లి సందడి డిజాస్టర్ గా నిలిచినా కూడా శ్రీలీల కి మాత్రం మంచి గుర్తింపు దక్కింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు రావడంతో పాటు అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే అందం మరియు డాన్స్ ఈ అమ్మడి సొంతం . అందుకే ఈమెకు వరుసగా ఆఫర్లు వచ్చాయి. ధమాకా సినిమాతో ఈ అమ్మడికి సూపర్ హిట్ దక్కింది. ధమాకా సినిమా తర్వాత ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఏడాదికి నాలుగు అయిదు సినిమాలు తగ్గకుండా సినిమాలను చేస్తుంది. తాజాగా ఈ అమ్మడి చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. గుంటూరు కారం నిరాశ పరిచిన కూడా ఈమెకు మాత్రం ఆఫర్లు తగ్గలేదు. ఇక శ్రీలీల సోషల్ మీడియాలో కూడా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా ఈ అమ్మడు చీర కట్టు ఫోటోలతో నెటిజన్స్ ని కవ్వించింది. సింపుల్ అండ్ స్వీట్ అన్నట్లుగా చీర కట్టులో నడుము అందాలను చూపిస్తూ కవ్వించింది. సాధారణంగా మోడ్రన్ డ్రెస్ లో శ్రీలీల తెగ సందడి చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి మాత్రం శ్రీలీల అందాల ఆరబోత చీర లో చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి ఈ ఫోటోలతో నిరూపితం అయ్యింది. చీర కట్టు లో నడుము అందం చూపిస్తూ ఉంటే గుండె జారి గల్లంతయ్యిందే అంటూ పాటలు పాడుతున్నారు.





# మా నుంచి హేమ సస్పెండ్

నటి హేమ 'మా ' నుంచి సస్పెండ్ అయింది. రేవ్ పార్టీ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయిన నటి హేమకు గట్టి షాక్ తగిలింది. నటి హేమ ను సస్పెండ్ చేసిన "మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్"...ఆమె సభ్యత్వాన్ని కూడా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. దీనిపై "మా" అధ్యక్షుడు మంచు విష్ణు ఈరోజు అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా హేమా ప్రస్తుతం బెంగళూరులోని పరప అగ్రహార జైల్లో ఉన్నారు. కాగా, గత నెలలో కర్ణాటక బెంగళూరులోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీని అక్కడి పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన పోలీసులు.. ఇందులో భాగంగా నటి హేమను తమ ముందు విచారణకు హాజరు కావాల్సిందిగా రెండుసార్లు నోటీసులు ఇచ్చారు. మే 27న రావాలని తొలుత నోటీసులు ఇవ్వగా, తనకు జ్వరం కారణంగా రాలేకపోతున్నానని, వారం రోజుల గడువు కావాలంటూ ఆమె కోరారు. జూన్ 1న విచారణకు రావాలంటూ మరోసారి నోటీసులు జారీ చేశారు. అప్పుడూ డుమ్మా కొట్టడంతో తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చి, విచారణ అనంతరం ఆమెను అరెస్ట్ చేశారు.



# మరోసారి ప్రేమలో

ప్రేమ కథలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా సాయి పల్లవి మారారు. ఇప్పటికే ప్రేమమ్, ఫిదా, లవ్ స్టోరీ సినిమాలతో అలరించిన సాయి పల్లవి.. ప్రస్తుతం తెలుగులో 'తండేల్ 'లో నటిస్తున్నారు. ఇది కూడా గ్రామీణ నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథ. సాయి పల్లవి మరో ప్రేమ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరో. రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను బడా ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించనున్నారు. అందమైన ప్రేమ కథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రం కోసం నాయికగా సాయి పల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర యూనిట్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సాయి పల్లవితో చర్చలు పూర్తయ్యాయని, ఆమె నటించేందుకు సముఖంగా ఉందని సమాచారం. ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది. సాయి పల్లవి ప్రస్తుతం తెలుగులో తండేల్, తమిళంలో అమరన్‌లో నటిస్తున్నారు. మరోవైపు హిందీలో రెండు భారీ ప్రాజెక్టులు చేస్తున్నారు.



# అందాల బొమ్మ

మరి ఉదయం లేవకుండా..జిమ్ కి వెళ్లకుండా అందంగా ఉండే హీరోయిన్లు ఎవరైనా ఉన్నారంటే? ముందుగా ఈ భామ పేరుచెప్పాల్సి ఉంటుందేమో. ఆమె ఎవరో కాదు ప్రియాంక మోహన్. ఈ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందమే అసూయ పడేంత అందం ఆమె సొంతం. పాలనురుగుల సౌందర్యం. ఆ కళ్లు.. ముక్కు... కను బొమ్మలు ఇలా ఒకటేంటి? ప్రియాంక అందానికి ఫిదా కాని కుర్రాళ్లంటూ ఉండరు. మరి ఇదంతా ఎలా సాధ్యమంటే చెప్పడం కష్టం. ఎందుకంటే ఆ సీక్రెట్ మాత్రం చెప్పలేదు. అందరిలా తాను జిమ్ కి వెళ్లనని...పని ఉంటే తప్ప ఉదయాన్నే నిద్రలేచే టైప్ కాదు అని తెలిపింది. దీంతో ఇదేదో బాగుందే ? అంటూ అందరూ ఆమెను గనుక ఫాలో అయ్యేరు. బొక్కబోర్లా పడతారు. హీరోయిన్ కాబట్టి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసేసుకుంటుంది. ఉదయాన్నే లేవలనే కండీషన్ పెట్టుకోకుండా బ్యూటీకి సంబంధించి ఇతర వేళల్లో సమయాన్ని కేటాయిస్తుంది. కుర్రాళ్లకే ఇలా చమత్కారాలు విసురుతుంది.